# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం



**మంథని ప్రతినిధి, ప్రజాక్రాంతి, అక్టోబర్ 31:**మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, చరిత్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఆడెపు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారతదేశంలో చిన్నాభిన్నంగా ఉన్న అనేక సంస్థానాలను విలీనం చేయడంలో విశిష్ట కృషి చేసిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఆయన జన్మదినం సందర్భంగా మనం జాతీయ ఐక్యత దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. చరిత్ర విభాగం అధ్యాపకులు సతీష్ మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానం భారత్ లో విలీనం కావడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర మరువలేనిదని అన్నారు. వల్లభాయ్ పటేల్ యొక్క ధృఢ సంకల్పం వల్లనే నేడు భారతీయులందరూ ఐకమత్యంతో ఉన్నారని అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు వల్లభాయ్ పటేల్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులచే జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ కృష్ణ, గ్రంథ పాలకులు డాక్టర్ భరత్, అధ్యాపకులు అమర్నాథ్ ముకుందము, మానస ,రజిత బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


నవతెలంగాణ


# ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

**నవతెలంగాణ-మంథని**



**ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు**

మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, చరిత్ర విభాగం ఆధ్వ ర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవంను విద్యార్థులు, అధ్యాపకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఆడెపు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారతదేశంలో చిన్నాభిన్నంగా ఉన్న అనేక సంస్థానాలను విలీనం చేయడంలో విశిష్ట కృషి చేసిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా మనం జాతీయ ఐక్యత దినోత్సవం జరుపుకోవడం గొప్ప విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీకో ఆర్డినేటర్ కృష్ణ, గ్రంథ పాలకులు డాక్టర్ భరత్, అధ్యాపకులు అమర్నాథ్ ముకుందము, విద్యార్థులు పాల్గొన్నారు.